05ATP27_05ATP27.qxd 27-09-2025 PM 11:11 Page 1



## మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా వుండాలని సర్ సివి రామన్ కళాశాలల చైర్మన్ బివి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న సేవా పక్వాడ 2025 కార్యక్రమంలో భాగంగా శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పివి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని సర్ సివి రామన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మెన్ బివి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, మాజీ నియోజకవర్గ కన్వీనర్ రంగనాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నా రంగనాయకులు, కృష్ణమోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకమండలి ఏర్పాటు



ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి దేవస్థానం నూతన పాలకమండలి శనివారం ఏర్పాటైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.వన్నూర్‌స్వామి, ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.రామాంజనేయులు నూతనంగా నియమింపబడిన పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందులో భాగంగా ఆలయ పాలకమండలి చైర్మన్‌గా ఒగేటి రంగనాయకులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన ఆలయ కమిటీ చైర్మన్ ఒగేటి రంగనాయకులుతో పాటు కమిటీ సభ్యులుగా ఎన్నికైన ఆర్.నాగలక్ష్మమ్మ, ఎస్.శంకర్‌రెడ్డి, ఎస్.రాంప్రసాద్, ఏ.వెంకటనారాయణ, ఎం.నాగలక్ష్మమ్మ, ఆర్.పద్మ, ఏ.సరస్వతి, కె.కిరణ్‌కుమార్, బి.సుబ్బారావులచేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, అర్చకులు సుబ్బరావు, వెంకట్రావు, యోగానందయ్య, ఆలయ సిబ్బంది కాశీ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవైష్ణవిదేవిగా దర్శనమిచ్చిన గాయత్రిమాత

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని సంజీవనగర్ జీరోరోడ్డులో వెలసిన శ్రీవేదమాత గాయత్రిదేవి అమ్మవారు శనివారం శ్రీవైష్ణవిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీవైష్ణవి దేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథుడు

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## కాత్యాయనిదేవిగా దర్శనమిచ్చిన శ్రీకాళికాదేవి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారు శనివారం కాత్యాయని దేవిగా దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు వీరబ్రహ్మం ఆచార్యులు అమ్మవారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, మహా మంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీకాత్యాయనిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బాలకృష్ణకు ప్రజలే బుద్ధి చెబుతారు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



తోట శివారెడ్డి

పవిత్ర దేవాలయం లాంటి అసెంబ్లీలో తలపై విగ్గు పెట్టుకొని కడుపులో పెగ్గు పెట్టుకొని జేబులో చేతులు పెట్టుకొని మాజీ సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గురించి మాట్లాడం సభ్య సమాజం ఖండిస్తోంది అసెంబ్లీ సిబ్బంది ఎవరెవరైతే అసెంబ్లీలోకి తాగి వస్తున్నారో అందరినీ బ్రీత్ టెస్ట్ చేసి అసెంబ్లీలోనికి పంపించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే నేపాల్‌లో జరిగిన ప్రజా తిరుగుబాటు జరుగుతాదని నేపాల్ లో మాదిరి తరిమి కొడతారని ఈ సందర్భంగా తోట శివారెడ్డి కట్టకిందపల్లి విలేజ్ ప్రెసిడెంట్ మరియు వైఎస్ జగన్ అభిమాన సంఘం నాయకులు ఒక ప్రటకనలో హెచ్చరించారు.

## బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు వినియోగించుకోండి



టవర్‌ను ప్రారంభిస్తున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు

తనకల్లు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను ప్రజలకు వినియోగించుకోవాలని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి టవర్లను ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి తనకల్లు మండలం ఎర్రచెరువుపల్లి గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన టవర్‌ను బిఎస్ఎన్ఎల్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. ఇక్కడ ఏ టవర్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి ఈ టవర్‌ను ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరు ఈ సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు.

## స్మార్ట్ కార్డు రాలేదని ఫిర్యాదు



వినతిపత్రం అందజేస్తున్న వెంగన్నపల్లి గ్రామస్తులు

యాడికి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

యాడికి మండలం పి.వెంగన్నపల్లి గ్రామానికి చెందిన 29 కుటుంబాలకు సంబంధించి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు రాలేదని శనివారం యాడికి తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందచేశారు. సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతున్నారు. అయితే పి.వెంకన్నపల్లి గ్రామంలో 29 కుటుంబాలు తమకు కార్డు రాలేదని సచివాలయ సిబ్బంది వద్ద మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అయితే తమకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యాయా లేక మంజూరు కాలేదా మంజూరైన కూడా తమకు పంపిణీ చేయలేదా అని అధికారుల ముందు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. పి.వెంగన్నపల్లి గ్రామానికి చెందిన వీరంతా వైకాపా మద్దతుదారులు కావడంతో స్మార్ట్ రేషన్ కార్డులు రాలేదా ఆ పార్టీ మద్దతుదారులు కావడంతో ఉద్దేశంతోనే నిలిపివేశారా, రేషన్ కార్డులు వచ్చాయా లేక వచ్చిన వాటిని పక్కన పెట్టారా లేక రాకపోవడానికి కారణం ఎందుకు అని అధికారులను వివరణ కోరారు. తనకు ఇచ్చిన ఫిర్యాదును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతానని సిబ్బంది వారికి సమాధానం ఇవ్వడం గమనార్హం.

## అధికారులు చెప్పిన వారికేనా యూరియా

-అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి ప్రతాప్‌రెడ్డి

యల్లనూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో అధికారులు, నాయకులు చెప్పిన వారికేనా యూరియా పంపిణీ చేసేది అని జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి గంగాదేవి అధ్యక్షతన ఎంపిడిఓ కరుణసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అగ్రికల్చర్ ఏఇఒ మధుకుమార్ మాట్లాడుతున్నప్పుడు ఇటీవల యూరియా గ్రామాల్లో అందరికి ఇచ్చామన్నారు ఎక్కడ ఎక్కడ ఇచ్చారని జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి అధికారులను నిలదీశారు. మండలంలో కొన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు యూరియా పంపిణీ చేయలేదని మండల కేంద్రంలోని సొసైటీలో యూరియా వుందని రైతులు అక్కడికి వెళ్లితే అక్కడ సొసైటీ సెక్రటరీ వీరనారప్ప కొంత మంది రైతులకు ఇచ్చి అధికారులు ఎవరికి చెబితే వారికి మాత్రమే ఇచ్చారని కొన్ని పంచాయతీలకు యూరియా అసలు ఇవ్వడంలేదని అధికారులను నిలదీస్తుంటే పై అధికారులు స్పందించకుండా వారికి వత్తాసు పలకడంతో సర్వసభ్య సమావేశం నుండి బైకాట్ చేసి జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి వెళ్ళిపోయారు.

## మట్కా నిర్వాహకులు అరెస్ట్




మట్కా నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న దృశ్యం

పెద్దవడుగూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని చిత్రచేడులో ఆన్‌లైన్ మట్కా నిర్వహిస్తున్న నలుగురిని శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఆన్‌లైన్‌లో మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి మట్కా నిర్వహిస్తున్న నల్లయ్య, సుధాకర్, ఎల్లప్ప, సురేష్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 10,200 రూపాయల నగదుతో పాటు మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే 9440796826కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు రామానాయుడు

యాడికి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం మండలంలోని చందన లక్షుంపల్లి గ్రామం పిఆర్ గుడిసెల సమీపంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నరామయ్యస్వామి ఆలయంలో అర్చకులు రామానాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం జలాభిషేకం, పాలాభిషేకం, కుంకుమార్చన, మంత్రోచ్చారణ, ఆధ్యాత్మిక భగవద్గీత పారాయణం, అమ్మవారి కథ గానం, మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు రామానాయుడు మాట్లాడుతూ శ్రీలక్ష్మీచెన్నరామయ్యస్వామి ఆలయంలో దసరా వేడుకలను పురస్కరించుకొని ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అమ్మవారి కథ, అమ్మవారి పాటలు ఆలపించడం, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## బాలకృష్ణను విమర్శించే స్థాయి మక్బూల్‌కు లేదు

- సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్

కదిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

సినీ నటుడు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణపై కదిరి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మక్బూల్ అహ్మద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల కదిరి టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మక్బూల్ అహ్మద్ పై చర్యలు తీసుకోవాలని శనివారం పట్టణ పోలీస్టేషన్లో సిఐ డివి నారాయణరెడ్డికు ఫిర్యాదు చేశారు. టిడిపి నేతల ఫిర్యాదు మేరకు వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మీడియాతో మాట్లాడుతూ.. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణపై ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా వైసీపీ ఇంచార్జ్ ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మద్యం సేవించి అసెంబ్లీకి బాలకృష్ణ వచ్చారని మాట్లాడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలకృష్ణను విమర్శించే స్థాయి మక్బూల్ కు లేదన్నారు ఎక్కడో ఉండి అనవసరమైన విమర్శలు చేయడం తగదు. దమ్ము ధైర్యం ఉంటే కదిరికి వచ్చి బాలకృష్ణ ను విమర్శించాలని సవాల్ విసిరారు. అడ్డమైన ఆధారాలు లేని ఆరోపణలు చేయడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. బాలకృష్ణ పై అనవసరమైన విమర్శలు పునరావృతమైతే తాట తీస్తామని హెచ్చరించారు. తస్మాత్ జాగ్రత్త మగ్బుల్ ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. వైయస్ జగన్‌కు ఉండే సైకో లక్షణాలన్నీ ఆ పార్టీ నేతలకు ఉన్నాయని చురుకలు అంటించారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు హరి, టీడీపీ నాయకులు ప్రతాప్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్మాన్ ఖాన్, టీడీపీ నాయకులు చైతన్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్, 13వ వార్డు హరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళే కుటుంబానికి పునాది

- మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేయడమే లక్ష్యం: సిహెచ్ఓ ప్రమీలమ్మ



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మహిళే కుటుంబానికి పునాది వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని సిహెచ్ఓ ప్రమీలమ్మ అన్నారు. శనివారం మండలంలోని ఆకుతోటపల్లిలో స్వస్తనారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం సిహెచ్ఓ ప్రమీలమ్మ మాట్లాడుతూ....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా అభ్యున్నతికి, ఆరోగ్య భద్రతకు, ఆర్థిక స్వావలంబన, ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయన్నారు. ప్రధానంగా మహిళా ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అన్ని విధాలుగా ముందుకువెళుతుందన్నారు. ఇంట్లో బయటా అన్ని తానై భర్తకు మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. మహిళ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలంటే ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో గ్రామంలోనే మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. మహిళల ఆర్యోగ భద్రతకు ప్రత్యేక సూచనలు చేశారు. ఈ పరీక్షలు ద్వారా చికిత్స, రెఫరల్ సేవలు, ఉచిత మందులు పంపిణీ చేస్తారన్నారు. కనుకు గ్రామీణ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నారాయణ స్వామి, నరసింహులు, యుగంధర్, చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి శంకర్, ఆరోగ్య సిబ్బంది సిహెచ్ఓ అరుణజ్యోతి, ఏఎన్ఎం అఖిలా, ఎంఎల్‌హెచ్‌పి ధనలక్ష్మి, ఎంపిహెచ్ఓ గోపాల్‌నాయక్; ప్రభాకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి, ఆరోగ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని కలిసిన వైసీపీ పార్టీ కన్వీనర్ మొండెం రవి కుమార్ రెడ్డి



మాజీ మంత్రి పెద్ద రెడ్డి రామచంద్ర రెడ్డి కలిసిన మొండెం రవి కుమార్ రెడ్డి.

నల్లచెరువు సెప్టెంబర్ 27. ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్సిపి పార్టీ మాజీ మంత్రి ప్రస్తుత పుంగనూర్ ఎమ్మెల్యే రిజనల్ కో ఆర్డినేటర్ శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారిని నల్లచెరువు మండల వైసీపీ పార్టీ కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి శనివారం పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం ఎర్రాతి వారి పల్లి గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల పార్టీ సమస్యలను మాజీ మంత్రికి వివరించారు

## అపరిశుభ్రమైన దిబ్బలు తొలగింపు




చెత్తను తొలగిస్తున్న దృశ్యం

నల్లమాడ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రం నల్లమాడలో చెత్త చెదారంతో పేరుకుపోయిన దిబ్బలను మండల అభివృద్ధి అధికారి జి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి దాదాసాహెబ్ లు చెత్త సేకరణ వాహనంలో పారిశుద్ధ కార్మికుల ద్వారా తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు.

## కాత్యాయనిదేవి అలంకారంలో శ్రీరాజరాజేశ్వరి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు శనివారం కాత్యాయనిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు అమ్మవారికి కుంకుమార్చనలు, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని కాత్యాయనిదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## దుకాణదారులకు అవగాహన కల్పించిన ఎంపిడిఓ మునెప్ప



అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ

అమడగూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ఆమడగూరులోని దుకాణదారులు, మెడికల్‌స్టోర్ నిర్వాహకులకు ఎంపిడిఒ మునెప్ప శనివారం అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి భారం తగ్గిస్తూ ప్రవేశపెట్టిన పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి పరిస్థితుల్లో జిఎస్‌టి భారం వినియోగదారుల మీద లేకుండా వారికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి వ్యాపారస్తులు క్రమం తప్పకుండా పాటించాలని ఎంపిడిఒ మునెప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోపాల్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామికి ఆకుపూజలు

అమడగూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



పూజల్లో పాల్గొన్న భక్తులు

మండలంలోని ఏ.కొత్తపల్లె బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీఅభయాంజనేయ స్వామికి శనివారం ఆకు పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కోడూరు బాలు, వెంకటేష్, సుబ్రమణ్యంలు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తాదులకు పంచామృతాలు అన్నప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వల్లీపి వెంకటస్వామి, వార్త రమణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మసీదు మినారులను పగులగొట్టిన దుండగులు



మినార్లను పగులగొట్టిన దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని తుమ్మల గ్రామంలో ప్రసిద్ధి చెందిన మసీదు మినారులను గుర్తుతెలియని దుండగలు ధ్వంసం చేశారు. మినారులను ధ్వంసం చేయడం చాలా బాధాకరమని రహమతుల్లా, మేకల శీన, ఐటిడిపి శీన, హైదర్‌వలి పేర్కొన్నారు. నల్లమాడ సిఐ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బాలకృష్ణ అసెంబ్లీని అవమానపరిచాడు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



నీరుగంటి నారాయణరెడ్డి

పవిత్ర దేవాలయం లాంటి అసెంబ్లీలో తలపై విగ్గు పెట్టుకొని,జేబులో చేతులు పెట్టుకొని మాజీ సీఎం వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గురించి మాట్లాడం సభ్య సమాజం ఖండిస్తోంది. అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలని, అసెంబ్లీ సిబ్బంది అందరినీ బ్రీత్ టెస్ట్ చేసి అసెంబ్లీలోనికి పంపించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే నేపాల్‌లో జరిగిన ప్రజా తిరుగుబాటులా ప్రజలే తరిమి కొడతారని శ్రీ సత్యసాయి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నీరుగంటి నారాయణరెడ్డి మరియు వైఎస్ జగన్ అభిమాన సంఘం నాయకులు ఒక ప్రటకనలో హెచ్చరించారు.

## సిఆర్‌పిలకు శిక్షణ కార్యక్రమం




సిఆర్‌పిల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డి ఎల్ ఓ వెంకటరత్నం



చెత్త సంపద తయారీ కేంద్రం నందు సి ఆర్ పీలతో సర్పంచ్ పంచరత్నమ్మ

నల్లచెరువు సెప్టెంబర్ 27, ప్రభతవార్త

నల్లచెరువు మండల కేంద్రంలోని చెత్త నుండి సంపద కేంద్రం నందు శనివారం ఏడు మండలాల సిఆర్పి లకు శిక్షణ కార్యక్రమం సర్పంచ్ పంచరత్తమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎల్డిఓ వెంకటరత్నం పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో స్వచ్ఛ కార్మికులు చెత్త స్వీకరించి వాటి నుండి చెత్త పొడి చెత్తను వేరుచేసి ఆ వ్యర్థాల నుండి తయారుచేసిన ఎరువులను ఉండి గ్రామాల్లో సంపద సృష్టించుకోవాలని. అదేవిధంగా మండల కేంద్రంలోని చెత్త సంపద కేంద్రాల్లో సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులు ఒక్కొక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని కార్యక్రమంలో సంపద కేంద్రాల్లో ఘన పదార్థాల నిర్వహణ వర్మి కంపోస్టు తయారీ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ. డిపిఆర్సి సిబ్బంది విశ్వనాథ్ రెడ్డి. సుధాకర్. పంచాయతి కార్యదర్సులు నరేష్ కుమార్. ఆంజనేయులు. హరిత. తదితరులు పాల్గొన్నారు.

## సూర్యకళాదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాడిపత్రి పట్టణం మెయిన్‌బజార్‌లోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరిదేవి శనివారం శ్రీసూర్యకళాదేవిగా దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు దుర్గాప్రసాద్‌శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని శ్రీసూర్యకళాదేవిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులకు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్, వైస్ ప్రెసిడెంట్ వంకదారి రాజా, ట్రెజరర్ కుప్పం రత్నమయ్య, జాయింట్ సెక్రెటరీ భూమా సుబ్రహ్మణ్యం, ప్రతాప్, సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

## కాత్యాయనిదేవి అలంకారంలో శ్రీరాజరాజేశ్వరి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారు శనివారం కాత్యాయనిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు అమ్మవారికి కుంకుమార్చనలు, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని కాత్యాయనిదేవిగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

